రుణమాఫీ చేసే వరకు పోరాటం

తాంసి, ఆగస్టు 23 : కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు పట్టా పాసు పుస్తకం ఉన్న వారికి పూర్తిస్థాయిలో రుణ మాఫీ చేయాలని లేదంటే పెద్దఎత్తున పోరాటాలు చేస్తామని బీఆర్ఎస్ మండల మాజీ కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్ ఒక ప్రక టనలో పేర్కొన్నారు. మండలంలోని అర్హులైన రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేసే వరకు రైతాంగానికి మద్దతుగా బీఆ ర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

విద్యార్థినులు లక్ష్యం వైపు అడుగులు వేయాలి

తాంసి, ఆగస్టు 23: విద్యార్థినులు తాము ఎంచుకున్న లక్ష్యం వైపు అడుగులు వేయాలని మండల ప్రత్యేకాధికారి వెంకట రమణ అన్నారు. శుక్రవారం బండల్ నాగపూర్ గురుకుల పాఠ శాలను ఎంపీడీవోతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి మాట్లాడుతూ విద్యార్థినులు చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. ముందుగా వడ్డాడి గ్రామంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్, పంచాయతీ కార్యదర్శి అమితుల్లా, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఎస్ఐకి సన్మానం

ఎస్ఐని సన్మానిస్తున్న నాయకులు

బోథ్, ఆగస్టు 23 : బోథ్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎల్ ప్రవీణ్‌ను శుక్రవారం ధర్మ సమాజ్ పార్టీ, మాదిగ జాగృతి సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పోలీస్ స్టేష న్‌లో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ ధర్మ సమాజ్ పార్టీ ప్రచార కమిటీ సభ్యులు వెంకటేశ్ మహా రాజ్, ప్రవీణ్ మహారాజ్, రమేశ్ మహారాజ్, ఎంజేఎస్ నాయ కులు భూమన్న మహారాజ్, రాజేశ్వర్ మహారాజ్ ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో ధ్యాన కేంద్ర వార్షికోత్సవం

ఇచ్చోడ, ఆగస్టు 23 : ముక్రా(బీ)లో శుక్రవారం సంత్ శ్రీ సద్గురు పూలాజీ బాబా 24వ ధ్యాన కేంద్ర వార్షికోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా బాబా కుమా రుడు కేశవ్ ఇంగ్లే ధ్యాన మార్గం గురించి వివరించారు. కార్య క్రమంలో కమిటీ అధ్యక్షుడు ప్రకాశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్మృతి వనం పనుల పరిశీలన

స్థలానికి హద్దులు ఏర్పాటు చేస్తున్న ఆదివాసీ గిరిజన నాయకులు

ఇంద్రవెల్లి, ఆగస్టు 23 : ఇంద్రవెల్లి గ్రామ పంచాయతీ పరి ధిలోని హీరాపూర్ గ్రామ సమీపంలోని అమరవీరుల స్తూపం వద్ద చేపడుతున్న అమరవీరుల స్మృతి వనం నిర్మాణ పనులను శుక్రవారం ఆదివాసీ గిరిజన నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన నాయకులు కనక తుకారాం, ఆర్కా ఖమ్ము మాట్లాడుతూ అమరవీరుల స్తూపానికి చెందిన స్థలంలో ప్రత్యేకంగా హద్దులు ఏర్పాటు చేశామన్నారు. ఏర్పాటు చేసిన హద్దుల ప్రకారమే చుట్టూ కంపౌండ్ వాల్ నిర్మి స్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన నాయ కులు ముకాడే ఉత్తమ్,బారిక్‌రావ్, మెస్రం జైరాజ్ పాల్గొన్నారు.

శాంతియుతంగా నిర్వహించుకోవాలి

సోన్, ఆగస్టు 23 : రాబోయే గణేశ్ నవరాత్రోత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని సోన్ ఎస్ఐ గోపి అన్నారు. శుక్రవారం బొప్పారం గ్రామంలో గ్రామస్తులకు అవ గాహన కల్పించారు. గొడవలకు అస్కారం లేకుండా చూసుకో వాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

తరగతి గదులు ప్రారంభించాలి

ముథోల్, ఆగస్టు 23 : ముథోల్‌లో కొత్తగా మంజూరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తరగతి గదులు ప్రారంభించాలని మాజీ సర్పంచ్ వెంకటాపురం రాజేందర్ శుక్రవారం ముథోల్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బుచ్చయ్యకు భైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రిన్సిపాల్‌ను సన్మానిం చారు. ముథోల్ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులను నియమించా లన్నారు. కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు.

రైతులు దరఖాస్తు చేసుకోవాలి

తలమడుగు, ఆగస్టు 23 : రైతు రుణమాఫీ అందని రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ప్రమోద్ రెడ్డి అన్నారు. శుక్రవారం తలమడుగులో రైతుల నుంచి దర ఖాస్తు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు అధికారుల నిర్లక్ష్యంతో కొంత మంది రైతులకు రుణ మాఫీ అందలేదన్నారు. పట్టా పాసు పుస్తకం, ఆధార్ కార్డుతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండలంలో 300 మంది పైగా రైతులకు దరఖాస్తు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో రమేశ్, రైతులు పాల్గొన్నారు.

డీఎస్‌వోగా జుబేద్

ఎదులాపురం, ఆగస్టు 23 : ఆదిలాబాద్ జిల్లా పౌర సరఫ రాల శాఖాధికారిగా జుబేద్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డీఎస్‌వోగా పని చేస్తున్న కిరణ్ కుమార్ బదిలీ కాగా మంచిర్యా లలో పని చేస్తున్న ఆదిలాబాద్ డీఎస్‌వో నియమితులయ్యారు. శుక్రవారం అదనపు కలెక్టర్ శ్యామలాదేవిని ఆయన కలిశారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

● ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో కృష్ణ

ఎదులాపురం, ఆగస్టు 23 : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు బాధ్యతగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆది లాబాద్ డీఎంహెచ్‌వో కృష్ణ సూచించారు. శుక్రవారం డ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా హ్యాండిక్యాప్ కాలనీలో పర్యటించారు. ఇంటింటికీ తిరిగి నిల్వ నీరు లేకుండా చూడాలని అవగాహన కల్పించారు. టైర్లు, కూలర్లలో ఉన్న నీటిని పారబోయించి స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ వాన కాలంలో జనవరి నుంచి ఇప్పటి వరకు 79 డెంగ్యూ కేసులు నమోదయ్యాయని, రెండు, మూడు రోజుల్లో ఈ కేసులు అధి కంగా నమోదయ్యాయని తెలిపారు. ప్రజలు ఆరోగ్య పరిరక్షణకు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్ర మంలో డీఎంవో శ్రీధర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్త పడాలి

కుభీర్, ఆగస్టు 23 : పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసు కుని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త పడాలని పంచా యతీ ఈవో రాజేశ్వర్ సూచించారు. శుక్రవారం డ్రైడే డ్రైడే సంద ర్భంగా కుభీర్‌లోని పలు కాలనీలలో అంగన్‌వాడీ టీచర్లతో కలిసి పర్యటించారు. ఇంటి పరిసరాల్లోని గోలాలు, టైర్లు, పగిలి పోయిన వస్తువులను దూరంగా పారేయాలని, అందులో నీరు నిల్వ కావడంతో లార్వా వృద్ధి చెంది దోమల ఉధృతి పెరిగి డెంగ్యూ, మలేరియా వచ్చే అవకాశం ఉందని సూచించారు. ఇక్కడ సత్యశీల, యశోద, సిబ్బంది ఉన్నారు.

ఎదులాపురం: కాలనీలో పర్యటిస్తున్న ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో కృష్ణ, సిబ్బంది

దోమల నివారణకు చర్యలు

ఉట్నూర్, ఆగస్టు 23: దోమల నివారణకు చర్యలు తీసుకుం టున్నామని ఉట్నూర్ ఐటీడీఏ ఏజెన్సీ అదనపు వైద్యాధికారి మనో హర్ అన్నారు. ఆశ్రమాలలో దోమల నివారణ చర్యలను ప్రారం భించారు. కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉట్నూర్ రూరల్, ఆగస్టు 23 : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కోవాలని మండల ప్రత్యేకాధికారి సుధాకర్ అన్నారు. శుక్రవారం లక్షెట్టిపేట గ్రామంలో మార్నింగ్ వాక్ నిర్వహించారు. వీధులను పరిశీలించారు. గ్రామస్తులు పలు సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం లో బోర్‌వెల్ ప్లాట్‌ఫామ్స్, ఇంకుడు గుంతలు, సీసీ రోడ్డులు, మురుగు కాల్వలతో పాటు ఇతర సమస్యలు గ్రామసభ నిర్వ హించి తీర్మానాలు చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీవో మహేశ్, ఏపీవో రజినీకాంత్, టీపీ, పంచాయతీ కార్య దర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: వడ్యాల్‌లో పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి జాదవ్ అంబాజీ, ఎంపీడీవో రాధిక

లక్ష్మణచాంద, ఆగస్టు 23: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచా లని మండల ప్రత్యేకాధికారి జాదవ్ అంబాజీ పేర్కొన్నారు. వడ్యాల్ గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను పరిశీలిం చారు. గ్రామ సమీపంలో ఉన్న పెంటకుప్పలను తొలగించాలని సూచించారు. పెంటకుప్పలను తొలగించిన స్థానంలో బైలార్వా స్ప్రే, ఫాగింగ్ చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. మండల కేంద్రంలోని కేజీబీవీతో పాటు వడ్యాల్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో రాధిక, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

జూడాల రక్తదానం

రక్తదానం చేస్తున్న జూడాలు

ఎదులాపురం, ఆగస్టు 23 : కోల్‌కతా వైద్య విద్యార్థిని హత్యాచారం ఘటనను నిరసిస్తూ రిమ్స్ జూడాలు ప్రారంభించిన ఆందోళనలు శుక్ర వారం 11వ రోజుకు చేరుకుంది. నిరసన కార్యక్రమంలో భాగంగా ఆదిలా బాద్ రిమ్స్ ఆడిటోరియంలో చేపట్టిన రక్తదాన శిబిరాన్ని డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రిమ్స్ జూడా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కరుణ్య కళంగి మాట్లాడుతూ నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో జూడా అధ్యక్షుడు సందీప్ చారి, ఉపా ధ్యక్షులు స్మజ్, అన్వేశ్, మౌనిక పాల్గొన్నారు.

పద్మభూషణ్ అవార్డు గ్రహీతలకు సన్మానం

రాధారాజారెడ్డిలకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా, ఆగస్టు 23 : భైంసాలోని లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో కూచిపూడి నాట్య కళారంగంలో పద్మభూషణ్ అవార్డు గ్రహీతలు రాధా రాజారెడ్డిని శుక్రవారం పట్టణ ప్రజలు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ కూచిపూడి నృత్యంతో పాటు అనేక నృత్యాలను ప్రపంచానికి పరిచయం చేశారన్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నృత్య కళాకారులుగా ఎదిగారన్నారు. అంతేగాకుండా పట్టణంలో దూర విద్య ద్వారా ఆన్‌లైన్ కూచిపూడి నృత్య శిక్షణ కొరకు ఒక కేంద్రాన్ని ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గంగాధర్, బబ్రు మహారాజ్, రమేశ్ మాంధాని, నాగనాథ్ పటేల్, గంగారెడ్డి, వైద్యులు రాజారెడ్డి, రామకృష్ణగౌడ్, జనార్దన్ రెడ్డి, శివకుమార్ బచ్చువార్, డాక్టర్ పోశెట్టి, జేకే పటేల్, కృష్ణదాస్, సాయి నాథ్, దిలీప్, ఆనంద్ రావు పటేల్, ఏఎస్పీ అవినాశ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

భైంసా, ఆగస్టు 23 : భైంసాలోని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శుక్రవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం చేపట్టారు. ముందుగా ఆల యంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం ధ్వజస్తంభాల ప్రతిష్ఠాపన చేప ట్టారు. కార్యక్రమంలో ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, జేకే పటేల్, సోలంకి భీంరావ్, రామకృష్ణగౌడ్, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూంలకు మౌలిక వసతులు కల్పించాలి

భైంసా, ఆగస్టు 23: భైంసాలోని డబుల్ బెడ్రూం ఇండ్లలో మౌలిక సౌక ర్యాలు కల్పించాలని గురువారం రాత్రి హైదరాబాద్‌లో హౌసింగ్ కార్పొరే షన్ ఎస్ఈ వెంకటదాస్ రెడ్డిని ఎమ్మెల్యే రామారావు పటేల్ కలిసి విన్న వించారు. డబుల్ బెడ్రూంలు నిర్మించిన స్థలాల్లో డ్రైనేజీ, సీసీ రోడ్లు, నీటి వసతిని కల్పించాలన్నారు. ఆయన వెంట నాయకులు రమేశ్ ఉన్నారు.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ వీడియో కాన్ఫరెన్స్

ఎదులాపురం, ఆగస్టు 23 : 2023 డిసెంబర్, 2024 మార్చి త్రైమాసికాల కోసం ఆస్పిరేషనల్ జిల్లాలు, బ్లాకుల డెల్టా ర్యాంకింగ్‌లు విడుదల చేయ డానికి ఢిల్లీ నుంచి నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బెర్రీ అధ్యక్షత వహిం చిన వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ ప్రాంతాల్లో అభి వృద్ధి సూచీలను ట్రాక్ చేయడానికి, మెరుగుపర్చడానికి జరుగుతున్న ప్రయత్నాలను హైలెట్ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రాజర్షి షా, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, ఏబీపీ ఫెలో, అధికారులు పాల్గొన్నారు.

బీసీ గురుకుల ప్రిన్సిపాల్ బదిలీ

ఎదులాపురం, ఆగస్టు 23 : మావల మండలంలో కొన సాగుతున్న జైనథ్ బీసీ గురుకుల ప్రిన్సిపాల్ వేధిస్తున్నా రని అంటూ విద్యార్థులు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ధర్నా చేసిన సంఘటన తెలిసిందే. ఈ విషయం స్పందించిన కలె క్టర్ ప్రిన్సిపాల్ సంగీతను ఇచ్చోడ బీసీ బాలుర గురుకులా నికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు బీసీ గురుకుల ఆర్‌సీవో రాథోడ్ గోపిచంద్ తెలిపారు. జైనథ్ బీసీ గురు కులంలో జేఎల్ లెక్చరర్ పని చేస్తున్న నారాయణను (ఎ ఫ్ఏసీ)గా బాధ్యతలు అప్పగించారు. ఈ విషయంలో ఇద్దరు ఔట్ సోర్సింగ్ సిబ్బందిని విధుల నుంచి తొలగిం చారు.

108లో ప్రసవం

ఇచ్చోడ(సిరికొండ), ఆగస్టు 23 : సిరికొండ మండలం ఆడ గ్రామానికి చెందిన సిద్ధిని రాధకు శుక్రవారం పురటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్‌లో తరలిస్తుండగా మార్గ మధ్యంలో రాధ ఆడ శిశువునకు జన్మనించింది. తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నట్లు ఈఎంటీ సురేశ్ తెలిపారు. తల్లీబి డ్డను పిట్టబొంగరం పీహెచ్‌సీకి తరలించారు.

హెల్మెట్ ధరించకుంటే చర్యలు

తాంసి, ఆగస్టు 23 : వాహనదారులు హెల్మెట్ ధరించ కుంటే చర్యలు తప్పవని ఎస్ఐ శివరాం హెచ్చరించారు. మండలంలోని వడ్డాడి శివారులో పోలీసు సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేశారు. వాహన పత్రాలు సరిగా లేని వారికి జరిమానా విధించారు.

దివ్యాంగులకు బస్‌పాసులు అందజేత

సారంగాపూర్, ఆగస్టు 23 : సారంగాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్మల్ డిపో ఆధ్వర్యంలో శుక్రవారం డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి ఆదేశాల మేరకు దివ్యాంగులకు బస్‌పాసులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రావు, ఎంపీవో అజీజ్‌ఖాన్, సూపరింటెండెంట్ లింబాద్రి, బస్ పాసు ఇన్‌చార్జి రమణ, ఆర్టీసీ సిబ్బంది సాయిరెడ్డి, కండెల శంకర్, దివ్యాంగుల సంఘం మండలాధ్యక్షుడు సాక్‌పెల్లి సురేందర్, దివ్యాంగులు చిన్నయ్య, భూమన్న, రాజేశ్వర్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నేరడిగొండ, ఆగస్టు 23 : సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైం డీఎస్పీ అసిబ్ ఉల్లా తెలిపారు. శుక్రవారం నేరడిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సైబర్ క్రైం అధికారులు, పాఠశాల హెచ్ఎం పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

నిర్మల్ అర్బన్, ఆగస్టు 23 : నిర్మల్‌లో ఆదివారం నిర్వ హించే జాబ్ మేళాను జిల్లా నిరుద్యోగ యువతీ యువ కులు సద్వినియోగం చేసుకోవాలని అయ్యప్ప సేవా సమితి ట్రస్టు సభ్యులు అన్నారు. శుక్రవారం నిర్మల్‌లోని ప్రెస్‌క్లబ్‌లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అయ్యప్ప అఖిల భారత సేవా సమితి, ప్రసన్న హరికృష్ణ విన్నర్స్ వారి సహకారంతో ఆదివారం దీక్షా జూనియర్ కళాశాల యందు దాదాపు 50 కంపెనీలు 1500 ఉద్యోగా లతో జాబ్‌మేళాను నిర్వహించనున్నారని తెలిపారు. పదో తరగతి, డిగ్రీ, బీటెక్ విద్యార్థులందరూ ఈ జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో కనపర్తి విష్ణోశ్, జాప ప్రకాశ్, వస్త్రాల శివ ప్రసాద్, బద్రి శ్రీనివాస్, శ్రీనివాస్, సాయినాథ్, అరుణ్ కుమార్, నవీన్ పాల్గొన్నారు.

మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

పాల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

జైనథ్, ఆగస్టు 23 : మండలంలోని ఆయా గ్రామాల్లోని మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థికాభివృద్ధికి అధి కారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వీవో అధ్యక్షురాలు పీ వెంకటమ్మ రూ.2 లక్షలతో ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన తెలంగాణ విజయ డెయిరీ పాలకేం ద్రాన్ని అధికారులు ఇందిరమ్మ మండల సమాఖ్య మహిళ లతో కలిసి ప్రారంభించారు. లబ్ధిదారులకు సర్టిఫికెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో డీఆర్డీవో ఏపీడీ బీ నిలేశ్, మైక్రో ఎంటర్ ప్రైజెస్ మిల్క్ పార్లర్ డీపీఎం సుగంధ, ఆది లాబాద్ ఉమ్మడి జిల్లా విజయ డెయిరీ జీఎం మధుసూ దన్, మండల ప్రత్యేకాధికారి సాంబశివ్‌రావ్, తహసీల్దార్ శ్యాం సుందర్, ఎంపీడీవో రవీంద్రనాథ్, ఎంపీఈవో వెంక ట్‌రావ్, ఐకేపీ ఏపీఎం ఎన్ భగవాన్, గ్రామ కార్యదర్శి ముజీబ్, ఎంఎస్ అధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి రూప, కోశాధికారి లక్ష్మి, స్వయం సహాయక సంఘాల మహిళలు, సీసీలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

పాఠశాలను సందర్శిస్తున్న నిర్మల్ అదనపు కలెక్టర్

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 23 : విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సోఫీనగర్, సోన్, నిర్మల్ కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేశారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజనానికి సరఫరా చేస్తున్న సన్నబియ్యం, ఇతర వంట సామగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వంటకు నాణ్యమైన పదార్థాలు వాడాలన్నారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట ఎస్ఓ లత, తదితరులున్నారు.

రాంగ్ పార్కింగ్ చేసిన వాహనాలకు వీల్ లాక్

ఎదులాపురం, ఆగస్టు 23 : ఆదిలాబాద్‌లో రాంగ్‌పా ర్కింగ్ చేసిన వాహనాలకు ఇక నుంచి వీల్ లాక్ ద్వారా భారీ జరిమానా విధించడం జరుగుతుందని ట్రాఫిక్ సీఐ ప్రణయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు చౌక్‌లో ద్విచక్రవాహనాలు, కారు, ఆటోలు రాంగ్‌పా ర్కింగ్ చేసిన వాహనాలకు వీల్‌లాక్ బిగించారు. ఈ సంద ర్భంగా సీఐ మాట్లాడుతూ హైదరాబాద్ తరహాలోనే పట్ట ణానికి మూడు వీల్‌లాక్‌లు వచ్చాయని తెలిపారు. పట్టణం లోని రద్దీ ప్రాంతాల్లో రాంగ్‌పార్కింగ్ చేసిన వాహనాలకు వీల్‌లాక్ బిగించడం జరుగుతుందన్నారు. ఒకసారి రాంగ్ పార్కింగ్ ప్రాంతంలో వీల్‌లాక్ చేస్తే రూ.1000 జరిమానా విధిస్తామన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు.

ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం

కుంటాల: నమూనా రాకెట్‌తో విద్యార్థులు

కుంటాల, ఆగస్టు 23 : కుంటాలలోని శాంతినికేతన్ విద్యా నిలయంలో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. విద్యార్థులు చంద్రయాన్ -3 నమూనాను తయారు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంతోష్, డైరెక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

ముథోల్: సంబురాలు జరుపుకుంటున్న రబీంద్ర పాఠశాల విద్యార్థులు

ముథోల్, ఆగస్టు 23 : ముథోల్‌లోని రబీంద్ర ఉన్నత పాఠ శాలలో చంద్రయాన్ -3 వార్షిక విజయోత్సవ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాయి నాథ్, కరస్పాండెంట్ రాజేందర్, చైర్మన్ డైరెక్టర్ భీంరావ్ దేశాయ్, పోతన్న యాదవ్ పాల్గొన్నారు.

తలమడుగు, ఆగస్టు 23: సుంకిడి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఐఎస్ఆర్‌వో అక్షరాలను 130 మంది విద్యార్థులు ఏర్పాటు చేసి జయహో ఇస్రో నినాదా లతో హోరెత్తించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు చంద్రయాన్-3పై ఉపన్యాసం, వ్యాసరచన పోటీలు నిర్వహిం చారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ స్వామి, రాంరెడ్డి, గజానన్, సుకుమార్ పెట్కులే, సుజాత, సంజీవ్ రెడ్డి, పీడీ నాందేవ్ పాల్గొన్నారు.

సోన్, ఆగస్టు 23 : సోన్ మండలంలోని లెఫ్ట్ పోచంపాడ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఎన్‌సీసీ ఆధ్వ ర్యంలో శుక్రవారం జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని నిర్వహిం చారు. విద్యార్థులకు పెయింటింగ్, ఉపన్యాస పోటీలు నిర్వహిం చారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్య క్రమంలోఎన్‌సీసీ అధికారి రజిత, ప్రిన్సిపాల్ ప్రశాంతి, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

తాంసి, ఆగస్టు 23 : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చంద్రయాన్ విజయవంతానికి శాస్త్రవేత్తలు చేసిన కృషిని ఉపా ధ్యాయులు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బోథ్, ఆగస్టు 23: సొనాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ కెడెట్లు ర్యాలీ తీశారు. అనంతరం అంతరిక్ష యానం తదితర వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్ సీసీ అధికారి అన్వర్ అలీ, ఎన్‌సీసీ కెడెట్లు, విద్యార్థులు పాల్గొ న్నారు.

ఇచ్చోడ, ఆగస్టు 23 : ఇచ్చోడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సరస్వతి అధ్యక్షతన వహించారు. ఉపన్యాస పోటీలో గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్ర మంలో తిరుపతి, మధు, సరితారాణి, మురళి, నర్సయ్య, ప్రభ త్‌రావ్, విజయ్‌కుమార్ దివాకర్, సృష్టి, సుభాష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

ఎదులాపురం, ఆగస్టు 23 : ఆదిలాబాద్ రూరల్ మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. రూరల్ సీఐ ఫణిదర్ తెలిపిన వివరాల ప్రకారం.. జైనథ్ మండలం బాలాపూర్ గ్రామానికి చెందిన భూమన్న(40) ఎలక్ట్రీషియన్ వృత్తి చేసుకుంటూ ఆదిలాబాద్‌లోని మహాలక్ష్మి వాడలో నివసిస్తున్నాడు. అయితే తమ స్వగ్రామం బాలాపూర్‌కు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఆదిలాబాద్ రూరల్ మండలం జందాపూర్ ఎక్స్‌రోడ్ సమీపంలోని జాతీయ రహదారిపై శుక్రవారం మ్యాక్స్ వాహనం ఢీ కొనడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

భైంసా, ఆగస్టు, 23 : నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలం అబ్బాపూర్ వద్ద టవేరా వాహనం బోల్తా పడడంతో ఎండీ ఫైజల్ (26) మృతి చెందాడు. నిర్మల్ జిల్లా భైంసాలోని బంగాళగల్లికి చెందిన ఫైజల్ మరో ఐదుగురు టవేరా వాహనంలో గురువారం రాత్రి బోధన్‌లో జరిగే ఉర్సు ఉత్సవానికి వెళ్తున్నారు. అబ్బాపూర్ వద్ద టవేరా అదుపుతప్పి బోల్తా పడడంతో ఫైజల్ అక్కడికక్కడే మృతి చెందాడు.

14 టన్నుల నల్లబెల్లం పట్టివేత

నల్లబెల్లం ఉన్న వ్యాన్‌ను పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు

లక్ష్మణచాంద(మామడ), ఆగస్టు 23 : మామడ మండలం కనకాపూర్ శివారులో 14 టన్నుల నల్ల బెల్లం, 40 కిలోల పటిక, 7 లీటర్ల నాటుసార ఉన్న ఐచర్ వ్యాన్‌ను పట్టుకున్నట్లు నిర్మల్ జిల్లా ఎక్సైజ్ అధికారి అబ్దుల్ రజాక్ తెలిపారు. వాటిని రవాణా చేస్తున్న ఖ